www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
17-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 86
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 7

## లైంగిక దాడి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- 2019 లో అటెండర్ విద్యార్థినిపై లైంగిక దాడి
- ఐదుగురు సాక్షులను విచారించిన న్యాయస్థానం
- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

5







## గండి కుంట చెరువు బఫర్ జోన్‌పై అక్రమార్కుల కన్ను!

- అమీన్‌పూర్ సర్కిల్ లో చెరువు భూములపై దూకుడుగా ఆక్రమణలు
- సర్వే చేసి.. కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

రామచంద్రపురం,మార్చి 16(సిరి న్యూస్): అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని గండి కుంట చెరువు బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, దీంతో చెరువు పరిరక్షణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (FTL) మరియు బఫర్ జోన్ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేయరాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నిర్మాణాల కారణంగా చెరువు సహజ ప్రవాహానికి అంతరాయం కలిగే ప్రమాదం ఉండటంతో పాటు భవిష్యత్తులో చెరువు విస్తీర్ణం కూడా తగ్గే అవకాశం ఉందని పర్యావరణ కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. గండి కుంట చెరువు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఆక్రమణలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే తొలగించి చెరువు బఫర్ జోన్‌ను పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అమీన్‌పూర్ ప్రాంతంలో చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని, లేదంటే భవిష్యత్తులో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కలెక్టర్ అమ్మ కరుణించు!

### నిలువనీకి నీడ లేదు.. ఉండడానికి గూడు లేదు

- నిండు గర్భిణీతో ఈ ఇంట్లో ఉండేదెలా?
- నిరుపేదలుగా పుట్టడం మాకు శాపమా?
- మేము ఇందిరమ్మ ఇంటికి అర్హులము కాదా?
- బళ్లుమని ఏడుస్తున్న పిట్టల బూదమ్మ

7






## తెలంగాణ కవి నందిని సిద్ధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన మాజీ సీఎం కేసీఆర్
- అనిమేష కవితా సంపుటికి దక్కిన గౌరవం

2



- పైసలు లేనిదే జరగని పనులు
- భూ భారతి వచ్చినా తీరని రైతుల సమస్యలు
- అవినీతి ఆరోపణలపై ఇటీవల ఏసీబీ కి పట్టుబడ్డ గజ్వేల్ తహసీల్దార్
- మెజార్టీ తహసీల్దార్ లకు ఆదాయానికి మించిన ఆస్తులు
- పలుచోట్ల డిప్యూటీ తహసీల్దార్లకు బాధ్యతలు
- ఏసీబి దృష్టిసారిస్తే అక్రమలేన్నో వెలుగులోకి

3

## రెవెన్యూలో మామూళ్ల మత్తు!

### అక్రమ వసూళ్లకు అడ్డాగా తహసీల్ కార్యాలయాలు

జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో అవినీతి పరిపాలన కొనసాగుతోంది. ప్రభుత్వాలు మారినా, కొత్త చట్టాలు వచ్చినా సామాన్య ప్రజలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. ముఖ్యంగా, 'పైసలు లేనిదే పని జరగదు' అనే పరిస్థితి నెలకొంది. ప్రతి చిన్న సర్టిఫికెట్ నుంచి భూ సమస్యల పరిష్కారం వరకు సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ చుట్టూ తిరగాల్సి వస్తోందని బాధితులువాపోతున్నారు. ఇటీవల గజ్వేల్ తహసీల్దార్ పై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలున్నాయని ఏసీబి కి పిర్యాదులు అందటంతో తనిఖీలు చేపట్టగా కోట్లాది రూపాయల అవినీతి సొమ్ము బయటపడింది. ఉమ్మడి జిల్లాలో మెజార్టీ తహసీల్దార్ లకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు విమర్శలు ఉన్నాయి. ఏసీబి నజర్ పెడితే రెవెన్యూ డిపార్ట్మెంట్ లో మరెన్నో అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి.


- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



# కిసాన్ యోజన పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి

- మెజార్టీ రైతులకు లబ్ది చేకూరడం లేదని ఆరోపణలు
- వ్యవసాయ శాఖ అధికారికి విన్నవించిన బిజెపి నాయకులు
- 15 రోజుల్లో చర్యలు తీసుకొని అందరికీ లబ్ది చేకూరుచుతాం
- వ్యవసాయ శాఖ అధికారులు

**రామాయంపేట, మార్చి 16 (సిరి న్యూస్):** ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం కోసం మూడు విడుతలుగా సంవత్సరానికి 6000 రూపాయలు విడుదల కావడం జరిగింది. ప్రతి విడుతకు 2000 రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం (మోడీ సర్కారు)రైతాంగానికి పెట్టుబడి సాయం కింద అందించడం జరిగింది .ఇట్టి విషయమై రామాయంపేట వ్యవసాయ అధికారిని సంప్రదించి వారితో మాట్లాడి ఈ పథకం కింద లబ్ది చేకూరని వాళ్ళ యొక్క పేర్లు ఇవ్వమని స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సోమవారం కలిసి కోరడం జరిగిందని బిజెపి నాయకులు రాగి రాములు, అవినాష్ రెడ్డి, నవీన్ గౌడ్ తెలిపారు. ఈ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం ఎందుకు రావడం లేదు ..చాలామంది రైతులు కూడా మిస్సయిన విషయాన్ని అధికారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే చర్యలు చేపట్టాలని, వంశపారంపర్యంగా తండ్రి నుంచి భార్యకు భార్య నుంచి పిల్లలకు వస్తున్న భూమికి సంబంధించి అన్ని రికార్డులు సమర్పించినప్పటికీ ఈ పథకం కింద లబ్ది పొందాల్సిన వారు పొందకుండా పోవడం రైతులకు అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని వ్యవసాయ అధికారులు దృష్టికి వచ్చామని,వెంటనే చర్యలు చేపట్టాలనీ కోరినట్లు వారు తెలిపారు.రామాయంపేట మండలంలో ఎక్కడెక్కడ అయితే మిస్సయింద్రు వాళ్ల జాబితాను అందించాలని, వారికి అవసరమైన పాసు పుస్తకాలు తీసుకొని ఈ యొక్క ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద చేర్చి వాళ్లకు లబ్ది చేకూరేటట్టు పే ద రైతాంగాన్ని ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు .దానికి వ్యవసాయ అధికారి స్పందిస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సర్పంచ్లకు సమాచారం ఇస్తామని, పది హేను రోజులలో ఎవరికైతే లబ్ది చేకూరడం లేదో వాళ్లను గుర్తించి చర్యలు చేపట్టి న్యాయం జరిగేటట్టు ఈ యొక్క ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద లబ్ది చేకూరేటట్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, పట్టణ నాయకుడు కటిక కార్తీక్, రామాయంపేట పట్టణ BJYM అధ్యక్షుడు పోచమ్మల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కవి నందిని సిద్ధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన మాజీ సీఎం కేసీఆర్
- అనిమేష కవితా సంపుటికి దక్కిన గౌరవం

**(ప్రత్యేక ప్రతినిధిసిరి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా అందించే, అత్యున్నత సాహిత్య పురస్కారం 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు-2025 ' ప్రముఖ తెలంగాణ కవి, రచయిత, నందిని సిద్ధారెడ్డికి దక్కడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత, కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిద్ధారెడ్డిని అభినందిస్తూ కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సందర్భంగా ప్రపంచం ఎదుర్కున్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్ఛిన్నతలను కవిత్వం ద్వారా హృద్యంగా చిత్రీకరించిన దీర్ఘ కవితా సంపుటి..'అనిమేష' కు ఈ అవార్డు రావడం గొప్ప విషయం అని కేసీఆర్ అన్నారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా, తన సాహిత్యం ద్వారా తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిన తెలంగాణ గర్వించదగ్గ కవి నందిని సిద్ధారెడ్డి అని కేసీఆర్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘం ఏర్పాటుచేసి అన్ని వర్గాల ప్రజా సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేస్తూ తమ కలాన్ని గళాన్ని విప్పారని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాట సాహిత్యం ద్వారా ప్రజలను ఆలోచింపజేస్తూ ఉద్యమ కవిగా తెలంగాణ ప్రజల అభిమానాన్ని సిద్ధారెడ్డి చూరగొన్నారని కేసీఆర్ కొరియాడారు.



# రెవెన్యూలో మామూళ్ల మత్తు!

- అక్రమ వసూళ్లకు అడ్డాగా తహసీల్ కార్యాలయాలు
- పైసలు లేనిదే జరగని పనులు
- భూ భారతి వచ్చినా తీరని రైతుల సమస్యలు
- అవినీతి ఆరోపణలపై ఇటీవల ఏసీబి కి పట్టుబడ్డ గజ్వేల్ తహసీల్దార్
- మెజార్టీ తహసీల్దార్ లకు ఆదాయానికి మించిన ఆస్తులు
- పలుచోట్ల డిప్యూటీ తహసీల్దార్లకు బాధ్యతలు
- ఏసీబి దృష్టిసారిస్తే అక్రమలేన్నో వెలుగులోకి

**జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో అవినీతి పరిపాలన కొనసాగుతోంది. ప్రభుత్వాలు మారినా, కొత్త చట్టాలు వచ్చినా సామాన్య ప్రజలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. ముఖ్యంగా, 'పైసలు లేనిదే పని జరగదు' అనే పరిస్థితి నెలకొంది. ప్రతి చిన్న సర్టిఫికెట్ నుంచి భూ సమస్యల పరిష్కారం వరకు సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ చుట్టూ తిరగాల్సి వస్తోందని బాధితులువాపోతున్నారు. ఇటీవల గజ్వేల్ తహసీల్దార్ పై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలున్నాయని ఏసీబి కి పిర్యాదులు అందటంతో తనిఖీలు చేపట్టగా కోట్లాది రూపాయల అవినీతి సొమ్ము బయటపడింది. ఉమ్మడి జిల్లాలో మెజార్టీ తహసీల్దార్ లకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు విమర్శలు ఉన్నాయి. ఏసీబి నజర్ పెడితే రెవెన్యూ డిపార్ట్మెంట్ లో మరెన్నో అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి.**

**మెదక్ ప్రతినిధి,మార్చి16(సిరి న్యూస్)** జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాలు అవినీతికి అడ్డాలుగా మారాయి. అక్కడ పైసలు లేనిదే ఏ పని కావడం లేదనే ఆరోపణలు వస్తు న్నాయి. ఉచితంగా చేయాల్సిన పనులకు సైతం ధరలు నిర్ణయిస్తూ సామాన్యులను ఇబ్బంది లకు గురిచేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో భూతగాదాలు, భూ సమస్యల పరిష్కారానికి డబ్బులు వసూళ్లు చేశారనే ఆరోపణలతో ఈ ప్రభుత్వం ధరణిని రద్దుచేసి భూభారతి పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువ చ్చినా తహసీల్దార్ కార్యాలయాల్లో భూ సమ స్యల పరిష్కారం కావడంలేదు. సాదాబైనామా, మిస్సింగ్ సర్వే నంబర్ల పరిష్కారం, రిజిస్ట్రేష న్లు, కొత్త పాసుక్ల జారీ, ముటేషన్లు, మార్టేజ్, సర్వేలు, పహానీలు, పంచనామాలు, కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలన్నీ తహసీల్దార్ కార్యాలయాల్లోనే జరగాల్సి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ధరణిని రద్దుచేసి భూభారతి చట్టంపై గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్నా రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కానీ ఇప్పటి వరకు రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పూర్తికా లేదు. గ్రామీణ ప్రాంతల్లో భూ సమస్య లు అనేకం ఉన్నాయి. అయినప్పటికి మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి పనికి ఒక రే టు చొప్పున నిర్ణయించి ఆ పనులు జరగాలంటే ఖచ్చితంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆగస్టులో ఇతర జిల్లాల తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. మొదట్లో తహసీల్దార్లుగా పని చేసేందుకు అయిష్టత చూపగా మండలాలపై అవగాహన పెరగడంతో ఇప్పుడు వసూళ్లకు శ్రీకారం చుట్టినట్లు పలువురు తహసీల్దార్లపై ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ శాఖ అంటేనే అవినీతిమయం అంటూ గతంలో ఎన్నో ఆరోపణలు రాగా గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ వ్యవ స్థను గత ప్రభుత్వం రద్దుచేసింది. అయినప్పటికి మండలస్థా యిలో రెవెన్యూ కార్యాలయాలు అక్రమాలకు నిలయాలుగా మారాయి. ప్రజలు సైతం తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి జిల్లా కలెక్టరేట్ కు వెళ్తున్నారు తప్ప మండల కార్యాలయాలకువెళ్లడంలేదు.

## పట్టుబడినా కానరాని మార్పు..

ఏసీబీ దాడులలో తహసీల్దార్లు పట్టుబడుతున్న వారిలో మాత్రం మార్పు రావడంలేదు. కిందిస్థాయి సిబ్బందిని ఏజెంట్లుగా ఏర్పాటుచేసుకుని ప్రతి పనికి ఒక రేటు చొప్పున వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీచేయగా వాటిలోనూ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. పలువురు రెవెన్యూ సిబ్బంది సైతం ఈ వ్యవహారంలో బదిలీ వేటుకు గురయ్యారు. తహసీల్దార్ కార్యాలయాల్లో కొన్ని పనులు ఉచితంగా చేయాల్సి ఉన్నా ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుల, ఆదాయ, ఇతర ధ్రువీకరణ పత్రాలకు సైతం కంప్యూటర్ ఆపరేటర్ మొదలుకొని డీటీల వరకు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమందికి సర్టిఫికెట్లు పది పదిహేను రోజులైన జారీ కాకపోగా కొంతమందికి మాత్రం ఒకటి రెండు రోజుల్లో జారీకావడం ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. మండల సర్వేయర్లు సైతం అవినీతికి కేరాఫ్ గా మారారు. గ్రామాలలో భూతగాదాలు, భూ విస్తర్ణంలో మార్పులు చేర్పులు తదితర వ్యవహారాల్లో రెవెన్యూ అధికారులతో పాటు సర్వేయర్లు బారీగానే డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## రెండున్నరేళ్లకు పైగా పనిచేస్తున్న తహసీల్దార్లు

జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న తహసీల్దార్లంతా ఇతర జిల్లాలకు చెందినవారే. ఇటీవల కొద్దిమందిని బదిలీ చేయగా చాలామంది ఇతర జిల్లాలకు చెందిన వారే పనిచేస్తున్నారు. 2023 ఆగస్టులో ఎన్నికలకు ముందు తహసీల్దార్లను బదిలీ చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు జరగ లేదు. తహసీల్దార్లు ఉద్యోగ విరమణ చేసిన చోట డిప్యూటీ తహసీల్దార్లకు బాధ్యతలు ఇస్తున్నారు. ఎక్కడైనా ఆరోపణలు వస్తే అక్కడ బదిలీలు చేస్తున్నారు. జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన తహసీల్దార్ లు సైతం బదిలీల కోసం ఎదురుచూస్తుండగా డిప్యూటీ తహసీల్దార్లు సైతం పదోన్నతుల కోసం చూస్తున్నారు.

## మెజార్టీ తహసీల్దార్ లకు ఆదాయానికి మించిన ఆస్తులు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న తహసీల్దార్ లలో మెజార్టీ తహసీల్దార్ లకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి. కొంత మంది తహసీల్దార్ లు అక్రమ సంపాదనతో బినామీ ల మీద పెద్ద ఎత్తున ఆస్తులు ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల గజ్వేల్ తహసీల్దార్ ఏసీబి కి పట్టుబడితే రూ 4కోట్ల ఆస్తులు బయటపడ్డాయి. కానీ బహిరంగ మార్కెట్ విలువలో అయన ఆస్తులు కోట్ల లోనే ఉంటుందనే చర్చ జోరుగా సాగుతోంది. మరివైపు సర్వేయర్ల ఆస్తులు సైతం లెక్క లేకుండా పెరిగిపోయాయి.

## తహసీల్దార్ ఆఫీసుల్లో మొక్కుబడిగా ప్రజావాణి

ప్రజల సమస్యల కోసం మండలంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం తూతూ మంత్రంగానే కొనసాగుతోంది. ప్రజలు తమ సమస్యల పరి ష్కారం కోసం జిల్లా కేంద్రానికే వస్తున్నారు. మండల కార్యాలయాల్లో ఏదో మొక్కుబడిగా ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ఆదాయం వచ్చే పనులు తప్ప తహసీల్దార్లు, ఇతర సిబ్బంది ప్రజల సమస్యల విషయంలో చొరవచూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.



# శివనామస్మరణతో మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

- ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు
- బోనాలు సమర్పించిన మహిళలు


**గుమ్మడిదల, మార్చి 16 ( సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీలోని మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం కార్యక్రమం తో పాటు బండ్లు, బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఆలయం ముందు అగ్నిగుండాలను నిర్వహించిన అనంతరం పండితుల చేత కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహిళలు తలపై బోనాలను ధరించి మొక్కులను సమర్పించారు. వర్షం కాస్త ఇబ్బంది గురి చేసినప్పటికీ అలంకరించిన బండ్లను ఆలయం చుట్టూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్ మేడిపల్లి మురళి, యువ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, రవీందర్ రెడ్డి, తుపాకుల రాజు, బీరప్ప, బాలరాజ్, యాదగిరి, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

### సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని ఒకటో వార్డులో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవళింపు సేవతో వైభవంగా ముగిసిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

**గుమ్మడిదల, మార్చి 16 (సిరి న్యూస్):** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు పవళింపు సేవతో వైభవంగా ముగిశాయి. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సోమవారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏకాంత సేవ, డోలోత్సవం కార్యక్రమాలు నిర్వహించి, అందంగా అలంకరించిన అద్దాల మేడలో పవళింపు సేవను అర్చకులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ధర్మకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలను నిర్వహించే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. భగవంతుడికి సేవ చేసే అదృష్టం దక్కడం గొప్ప భాగ్యమని తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శివ నాగులు, అశోక్, భాస్కర్ గౌడ్, ఆలయ సిబ్బంది సోమయ్య, అర్చకులు శ్రావణ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లైంగిక దాడి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- **2019 లో అటెండర్ విద్యార్థినిపై లైంగిక దాడి**
- **ఐదుగురు సాక్షులను విచారించిన న్యాయస్థానం**
- **జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు,**



**మెదక్ మార్చి,16(సిరిన్యూస్):** మెదక్ జిల్లా రేగోడ్ మండలంలో చిన్నారి పై జరిగిన లైంగిక దాడి కేసులో మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న వ్యక్తి జూన్ 2019లో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. నిందితుడు సారా జైపాల్ (25) పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తూ అక్కడ చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, విచారణ అనంతరం కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది. ఈ కేసును విచారించిన మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ కేసు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్సెస్ (పోక్సో) చట్టం - 2012 కింద విచారణ జరిగింది. ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య కేసును సమర్థవంతంగా వాదించి నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారు. భరోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కె. శ్వేత బాధితురాలికి మరియు సాక్షులకు న్యాయ సహాయం అందించారు. రేగోడ్ ఎస్ఐ ఎం. కాశినాథ్ కేసు నమోదు చేయగా, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె. రవీందర్ రెడ్డి, ఎం. జార్జ్ దర్యాప్తు నిర్వహించారు. కోర్టు విచారణలో కోర్ట్ లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, పీసీ జి. కృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎ. వినోద్ సహకారం అందించారు. పిల్లలపై లైంగిక దాడి అత్యంత ఘోర నేరమని, ముఖ్యంగా పాఠశాలల వంటి సురక్షిత ప్రదేశాల్లో పిల్లలపై నేరాలకు పాల్పడే వారిని చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తాం

- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**మెదక్ మార్చి 16(సిరిన్యూస్)** చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు తెలిపారు.పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ గారికి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు.పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని పేర్కొన్నారు.



# నర్సాపూర్ లో భారీ వర్షం



**నర్సాపూర్ మార్చి 16 (సిరీ న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంతో మార్పుతో వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది  మధ్యాహ్నం ఎండ తీవ్ర బాగా ఉన్న సాయంత్రం వేళలో ఒక్కసారిగా ఈ వర్షం రావడంతో రోడ్డు పై ఏమి కనిపించక వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు  కానీ  వరి పండించే రైతులకు వర్షంతో కొద్దిగా లాభం చేసిందని చెప్పచ్చు

# ఎమ్మెల్యే జిఎంఆర్ మాతృమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**పటాన్ చెరు , మార్చి 16, (సిరి న్యూస్):** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ల మాతృమూర్తి శ్రీమతి గూడెం మాణెమ్మ ని సోమవారం ఉదయం రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హరీష్ రావుతో పాటు దుబ్బాక ఎమ్మెల్యే  కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే  సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.

# డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్



**పాపన్నపేట మార్చి 16(సిరి న్యూస్)** ట్రాన్స్ జెండర్లు ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని, శుభకార్యాలకు వెళ్లి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ హెచ్చరించారు. సోమవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్స్ లో సారా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో  ట్రాన్స్ జెండర్లకు  అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీలో అందరూ భాగస్వాములే అని, వివిధ గ్రామాలు, ఏడుపాయల్లో శుభ కార్యాలలో ఇష్టారీతిన డబ్బులు డిమాండ్ చేయవద్దన్నారు. ఏడుపాయలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పెండ్లిలు, గృహప్రవేశాలతో పాటు ఇతర శుభకార్యాలకు వెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తూ వీరంగం సృష్టిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని అన్నారు. పండగ వాతావరణం కాస్త డిస్టర్బ్ చేస్తూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకముందు శుభకార్యాలలో కానీ ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవంగా ప్రవర్తించని యెడల చట్టం పరంగా చర్యలు ఉంటాయన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి హేమాభార్గవి, సీఐ జార్జి, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.







• మెదక్ ఎంపీ రఘు నందన్ రావు చేతుల మీదుగా పురస్కారం

## ఎక్సలెంట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీగా

# లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

**రామాయంపేట, మార్చి 16 (సిరి న్యూస్) :** సమాజంలో నేడు రక్త,అవయవ దానంల ప్రాముఖ్యత, ఆవశ్యకత చాలా పెరిగిందని వాటి అవగాహనకు లయన్స్ అంతర్జాతీయ సమస్థ 320D పక్షాన గోడపత్రికల ద్వారా అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని, అలాగే కాలానుగుణంగా ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు విరివిగా భవిష్యత్తులో చేపట్టాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావు అన్నారు.. ఆదివారం గజ్వేల్ లోని ప్రజ్ఞ గార్డెన్స్ లో జరిగిన " సంజీవని రీజియన్ కాన్ఫరెన్స్" కి ముఖ్య అతిథిగా పాల్గొని లయన్స్ సేవలను కొనియాడారు. లయన్స్ అంతర్జాతీయ ఫౌండేషన్ ఎల్.సి.ఐ. ఎఫ్ ద్వారా ప్రత్యేకమైన నిధులతో విరివిగా స్నేహ సేవలు అందిస్తూ, విపత్కర సమయాలలో కూడా లయన్స్ క్లబ్బులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాయని లయన్స్ ఆత్మబంధువు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు తెలిపారు. కాగా నూతనంగా ప్రతి ఒక్క లయన్ సభ్యులు ఎల్ సి ఐ ఎఫ్ కి తమకు తోచినంత విరాళాలు అందించి నిధికి చేయూతనందించాలని కోరారు.. లయన్స్ జిల్లా 320D గవర్నర్ లయన్ ఏ.అమర్నాథ్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గత సంవత్సర కాలంగా వేల సంఖ్యలో అన్ని రంగాలలో పార్తులకు ప్రజలకు అనుదినం, అనునిత్యం సేవలందించడం జరుగుతుందని, దాంట్లో సిద్దిపేట లయన్స్ రీజియన్ ముందు ఉందని అన్నారు. సంవత్సర కాలంగా రక్త, అవయవ దానాల అవగాహన కు సంబంధించి స్వయంగా రాజశేఖర్ రెడ్డి రూపొందించిన 19వ పోస్టర్ను పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, లయన్ బాబురావు, లయన్ అమర్నాథ్ రావులు ఆవిష్కరించడం జరిగింది. గత కొంత కాలంగా రక్తదాన శిబిరములను నిర్వహిస్తూ, స్వచ్ఛందంగా 56 సార్లు రక్తదానం చేసి,రక్త, అవయవ దానంల అవగాహన కై విస్తృత ప్రచారం నిర్వహించినందులకు రాజశేఖర్ రెడ్డికి రీజియన్ లో "ఎక్సలెంట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ" గా అవార్డును సిద్దిపేట సంజీవని రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం లో లయన్ సూర్య రాజ్, ప్రకాష్ రావు, చారి, రమేష్, మామిడాల శ్రీనివాసు, విజయలక్ష్మి, నరసింహారాజులతోపాటు లయన్స్ ప్రముఖులు పాల్గొనడం జరిగింది.




## ఫిర్యాదు పై దర్యాప్తు చేపట్టిన

# డిఎల్పిఓ యాదయ్య



**శివంపేట మార్చ్ 16(సిరి న్యూస్)** తూప్రాన్ డిఎల్పిఓ యాదయ్య శివ్వంపేట మండలం గూడూరులో ఒకటవ వార్డులో పోటీ చేసిన అభ్యర్థి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి సోమవారం విచారణ చేపట్టారు. తూప్రాన్ డిఎల్పిఓ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ తరపున శ్రీకాంత్ పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ తరపున యాదగిరి యాదవ్ పోటీ చేసి గెలుపొందాడు. అయితే, యాదగిరి యాదవ్ సివిల్ కాంట్రాక్టర్ గా విధులు నిర్వహిస్తూనే గూడూరు గ్రామపంచాయతీకి ఒకటో వార్డు సభ్యునిగా పోటీ చేశాడు. దీంతో ఓటమి చెందిన అభ్యర్థి శ్రీకాంత్ కాంట్రాక్టర్గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఇదే విషయమై డిఎల్పిఓ యాదయ్య వివరణ కోరగా గూడూరు ఒకటవ వార్డు సభ్యుని గా గెలుపొంది యాదయ్య యాదవ్ పైవిచారణ కొనసాగుతుందని, పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎల్పి యాదయ్య సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు.

**ఫిర్యాదు దారునికి బెదిరింపులు :**

సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ పై శ్రీకాంత్ ఫిర్యాదు చేయడంతో, యాదగిరి యాదవ్ తో పాటు అతని అనుచరులు కక్షగట్టి, శ్రీకాంత్ దారి మధ్యలో దొరికించుకొని మాపైనే కంప్లైంట్ చేస్తావా, నీ అంతు చూస్తాం, చంపేస్తాం అని బెదిరించారు. దీంతో శ్రీకాంత్ యాదగిరి యాదవ్ వల్ల తనకు ప్రాణభయం ఉందని, తనకు రక్షణ కల్పించడంతోపాటు, అక్రమ మార్గంలో గెలుపొందిన యాదగిరి యాదవ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాజ్య సభ సభ్యులు వేంనరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు, మార్చి 16, (సిరి న్యూస్) :** తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. బొల్లారం మాజీ కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగనగారి గోపాల్ పాల్గొన్నారు..

## చైర్మన్, వైస్ చైర్మన్లకు పద్మశాలి మహిళ సంఘం సన్మానం



**గుమ్మడిదల, మార్చి 16 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘానికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి లకు పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం మహిళలు వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, తమ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని చైర్మన్, వైస్ చైర్మన్లను కోరారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజ్ వంటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పద్మశాలి సంఘం మహిళలు అధ్యక్షురాలు మేకల జ్యోతి, రుద్ర పద్మ, మేకల అనురాధ, రాపోల్ భాగ్య, విజయ పాల్గొన్నారు.



- నిలువనీకి నీడ లేదు
- ఉండదానికి గూడు లేదు
- నిండు గర్భిణీతో ఈ ఇంట్లో ఉండేదెలా? నిరుపేదలుగా పుట్టడం మాకు శాపమా?
- మేము ఇందిరమ్మ ఇంటికి అర్హులము కదా?
- అంటూ బళ్ళు మని ఏదుస్తున్న పిట్టల బూదమ్మ

# కలెక్టర్ అమ్మ కరుణించు



**వెల్దుర్తి,మార్చు16,( సిరి న్యూస్)** వెల్దుర్తి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ అయినా పిట్టెల బూదమ్మ భర్త సిద్ధిరాములు వయస్సు 65 సంవత్సరాలు గత 20 సంవత్సరాల నుండి తన పిల్లల్ని ముగ్గురిని ఇదే గుడిసెలో సాదుకుంటూ జీవనం సాగిస్తుంది. కానీ ఈ మధ్యకాలంలో ఇట్టి గుడిస వేసుకున్న స్థలం యొక్క యజమాని వచ్చి ఇక్కడి నుండి గుడిసెను తీసివేయమనగా ఆవేదన చెందుతున్న బూదమ్మ ఎందరో రాజకీయ నాయకుల వద్దకు తిరిగి నిరాశ చెందింది. ఇప్పుడు నివాసం ఉంటున్న గుడిసె కూడా నాలుగు వైపులా శిథిలమై ఉన్నది. అంతేకాకుండా తన కూతురు నిండు గర్భవతిగా ఉండి రోజు అదే గుడిసెలో పాములు, తేళ్ల, మధ్యన నివసించ వలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముగ్గురు పిల్లల్ని సాధుకుంటూ జీవనం సాగిస్తున్న బూదెమ్మ ఈ మధ్యకాలంలో వచ్చిన కష్టం అంతా ఇంత కాదు. నిలువడు జాగలేక ఆ స్థల యజమాని గుడిసెను తీసివేయమనగా ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో బూదెమ్మ బళ్ళు మని ఏడుస్తుంది. తనకు వచ్చే నెలకు 12 కిలోల రేషన్ బియ్యం తో జీవనం సాగిస్తుంది. నిరుపేద అయిన బూదెమ్మకు గత ప్రభుత్వంలో అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో కూడా ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం విడ్డూరమని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. తను తనువు చాలించే లోపల నైనా తన పిల్లలకు ఇంటి నిర్మాణం అవుతుందా అని బూదెమ్మ కన్నీరు మున్నీరు అవుతుంది. నిరుపేదలుగా పుట్టడమే మాకు శాపమా? ప్ ప్రజా ప్రభుత్వంలో మేము దేనికి అర్హులము కాదా? అంటూ తల్లి కూతుర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మెదక్ జిల్లా కలెక్టర్ స్పందించి నిరుపేద భూధెమ్మకు నీడనిచ్చే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తుందా? లేదా? అని మండల గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ప్రభుత్వ హామీలను అమలు చేయాలి



- రెండేళ్లు దాటుతున్న... ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు
- గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు
- తహసీల్దార్‌కు బీజేపీ వినతిపత్రం..

**రామాయంపేట, మార్చి 16 (సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, రామాయంపేట మండల అధ్యక్షుడు బానుచందర్, పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, రైతు భరోసా హామీలు అమలు చేయడం లేదన్నారు. పెంచిన పెన్షన్ల ఊసే లేదని మండిపడ్డారు. రైతులు అప్పుల పాలవుతున్న రైతులకు సాగు పెట్టుబడి కోసం 'రైతు భరోసా'ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పెన్షన్లు మంజూరు కావడం లేదని, వాటిని వెంటనే ఆమోదించాలన్నారు. పేదలకు ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నివాస, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించి, విద్యార్థులు, అభ్యర్థులు నష్టపోకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం తక్షణమే స్పందించాలని, లేని పక్షంలో ప్రజా పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట సర్పంచ్ బక్క య్య గారి యాదగిరి, రాయలపూర్ ఉప సర్పంచ్ ప్రశాంత్, రాష్ట్ర నాయకులు చింతల శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అనిల్, ఓ బి సి మోర్చా రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్, అక్కన్నపేట అధ్యక్షుడు రవీందర్ ,రామాయంపేట BJYM అధ్యక్షుడు పోచమ్మల కన్నయ్య,పట్టణ నాయకుడు వెంకటి, అనిల్, రామాయంపేట పట్టణ నాయకులు పబ్బ సత్యనారాయణ, పట్టణ నాయకుడు దోమకొండ రాములు, ఆరో వార్డు యాదగిరి, ఏడో వార్డు అనిల్, మహిళా మోర్చా నాయకురాలు లావణ్య, భూత్ అధ్యక్షులు బాలరాజు, సిద్ధిరాములు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్టు

- న్యాయమైన హక్కులే తప్ప బిక్ష కాదు
- ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి

**టెక్మాల్, మార్చి 16: సిరి న్యూస్ :** అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం తెల్లవారుజాము నుంచే టెక్మాల్ మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ టీచర్లు గత కొంతకాలంగా పోరాడుతున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఇలా అక్రమ అరెస్టులతో మా గొంతు నొక్కాలని చూడటం దుర్మార్గం అని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని అంగన్‌వాడీ టీచర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గౌరవప్రదమైన వేతనాన్ని వెంటనే అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సహాయకులకు పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ హక్కుల సాధన కోసం పోరాటం ఆపేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.